బినాకా టూత్ మీకు శాశ్వతమైన అనుభవాన్ని, నమ్మకమైన సంపూర్ణమైన నోటి రక్షణనిస్తుంది.

బినాకా టూత్ బ్రష్‌ను వాడండి!
దాని ప్రత్యేకమైన గుండ్రని చిగుళ్ళు మీ చి

గంటల పంచాంగం

1977 సెప్టెంబరు 29 గురువారం శ్రీ పింగళ నామ సం. భాద్రపద బహుళ తదియ ప. 3–6, తిరిగి రా. 4–14, వర్జ్యం రా.11–56 నుం 1–39 వ.

1977 సెప్టెంబరు 30 శుక్రవారం బహుళ తదియ పా. 4–35, భరణి (పూర్తి), వర్జ్యం ప. 2–45 నుం 4–30 వ.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1988 – 1972)

ఆంధ్రపత్రిక

బరువు తయని యొవరించిన
నరవర యుపాయము తన మనంబునకును దా
నారులకు పని సేయుకునికి
వరాయణము పరమ ధర్మసథము కెల్లన్
(సుభాషితము)

శ్రీపింగళ నామసం. భాద్రపద బహుళ తదియ
గురువారం

విదేశాల నుంచి పెట్టుబడి

కోకా–కోలా కంపెనీ వ్యవహారం విదేశీ సంస్థల పెట్టుబడిని గురించి నలుగురికీ వాస్తవాన్ని లేవదీసింది. అనేక కారణాల వలన విదేశాల నుంచి వచ్చే పెట్టుబడి పట్ల దేశంలో భయం, అపనమ్మకం ఉన్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇక్కడ పెట్టుబడి విషయంలో విదేశీ సంస్థలు ఆసక్తి చూపించటం మొదలు పెట్టాయి. యుద్ధం అనంతరం భారతదేశానికి విదేశీ మారకం నిలవలు చాలా ఉండేవి. ఇవి బాగా ఉన్నంత కాలం విదేశాలకి పెట్టుబడి మీద లాభాలని పంపటాన్ని గురించి అంతగా ఇబ్బంది ఏదీ లేకపోయింది. క్రమంగా, విదేశీ మారకం కొరత ఏర్పడటంలో లాభాలని బయటికి పంపటం కష్టం అయింది. అయినప్పటికీ, విదేశాలవారి ఆసక్తి తగ్గలేదు. దేశంలో విదేశీ వాణిజ్య సంస్థల అదుపులో ఉన్న కంపెనీలు 750 వరకు ఉన్నాయట. వీటిలో 540 కన్నా చోట్ల అమెరికా అభిమానం విదేశీ కంపెనీలుగానే నమోదు అయినాయట. భారతేతర సంస్థల యొక్క అనుబంధ సంస్థలుగా ఉన్నవి 223 ఉన్నాయని తెలుస్తోంది. వీటన్నిటి మొత్తం విలువ రు. 2400 కోట్లు ఉంటుందట. దేశంలో అభివృద్ధికోసం విదేశాల అవసరం ఉన్నప్పటికీ ఇక్కడి రంగం నుంచి పెట్టుబడిని సీరించవచ్చు. కంపెనీలలో పెట్టుబడి దానికి మూడు రెట్లకన్నా కొంచెం ఎక్కువ మాత్రమే (అంటే, రు. 8000 కోట్లు) ఉంది. ఉత్పత్తికి సంబంధించిన నిష్పత్తి కూడా ఇలాగే ఉంది. ఇక విదేశాల నుంచి నేరుగా జరిగిన పెట్టుబడి నిలువ రు.500 కోట్లు ఉంటుందిట. నేరుగా జరిగిన పెట్టుబడి నిలువ ఆస్తుల విలువలో 20 శాతం ఉందన్నమాట. 1971 – 72 సంవత్సరాలలో బయటి దేశాలకి పోయిన చెల్లింపుల మొత్తం సుమారు 64 కోట్ల రూపాయలు. పెద్ద మొత్తాన పెట్టుబడి చెయ్యగలిగిన సంస్థలు అమెరికా సంయుక్త రాష్ట్రాల, బ్రిటన్, జపాన్, పశ్చిమ జర్మనీ లలోనే అధికంగా ఉంటాయి. వీటి పెట్టుబడి ప్రభుత్వ ప్రయోజనాలు రంగాలకి రెండిటికీ లభించవచ్చు. సోవియట్ యూనియన్ మొదలయిన దేశాల నుంచి లభించే పెట్టుబడి ప్రభుత్వ రంగానికే అధికంగా వెడుతుందంటే అతిశయోక్తి కాదు. ఈ దేశాలలోనే అమెరికా వగయిరా పాశ్చాత్య దేశాల సహాయంతో పారిశ్రామిక సంస్థలు వెలకొల్పబడుతున్నాయి. అందుచేత, భారత దేశంలో అనగా విదేశీ పెట్టుబడి ఉందా రాదన్నవాదంగట్టిగా నిలవదు. విదేశాల నుంచి లభించే పెట్టుబడి వలన భారత దేశానికి అర్థికంగా, రాజకీయంగా నష్టం రాకుండా చూసుకునే బాధ్యత ప్రభుత్వానిది. ప్రస్తుత పరిశ్రమల శాఖామంత్రిగా ఉంటున్న శ్రీ జార్జి ఫెర్నాండెస్ సోషలిస్టు నాయకుడు, పేరు పొందిన కార్మికనాయకుడు కూడా. ఆయన ఒక పత్రికా గోష్ఠిలో పశ్చిమ జర్మనీ బాంకులు నందు కోటి డాలరుల పెట్టుబడికి సిద్ధం కలిగించడానికి సిద్ధంగా ఉన్నాయని చెప్పాయి. యుద్ధం అనంతరం భారతదేశానికి విదేశీ మారకం నిలవలు చాలా ఉండేవి. ఇవి బాగా ఉన్నంత కాలం విదేశాలకి పెట్టుబడి మీద లాభాలని పంపటాన్ని గురించి అంతగా ఇబ్బంది లేకపోయింది. క్రమంగా, విదేశీ మారకం కొరత ఏర్పడటంలో క్రమంగా, భారతదేశంలోని పరిస్థితులనట్టి విదేశాలలో నమ్మకం కష్టం అయింది. అయినప్పటికీ, కుదురుతోందని శ్రీ ఫెర్నాండెస్ విదేశీయవారి ఆసక్తి తగ్గలేదు. అంటున్నారు. ఇది నిజమే కావచ్చు. విదేశీ వాణిజ్య సంస్థల రెండవ ప్రపంచ యుద్ధం తరువాత అదుపులో ఉన్న కంపెనీలు 750 వాత ఇరవై, వియత్నామ్ కంటే పయిన ఉన్నాయట. వీటిలో 540 కన్నా చోట్ల అమెరికా అభిమానం విదేశీ కంపెనీలుగానే నమోదు పొందినవారుగా పేరు పొందినవారు అయినాయట. భారతేతర సంస్థల హఠాత్తుగా తమ అధికారాన్ని యొక్క అనుబంధ సంస్థలుగా కోలపోయారు. అటువంటి అభి ఉన్నవి 223 ఉన్నాయని తెలుసుకోవడం పొందినవారుగా పేర్కొన్నట్లు తెలుస్తోంది. వీటన్నిటి ఆస్తుల బడేవారు సమగలుగుతూ వచ్చారు. మొత్తం విలువా రు. 2400 భయం లేని పాలకులు తమ దేశం కోట్లు ఉంటుందిట. దేశంలో అభివృద్ధికోసం విదేశాల అవసరం ఉన్నప్పటికీ ఇక్కడి రంగం నుంచి పెట్టుబడిని సీరించవచ్చు.

ఇప్పుడు వాళ్లేమి చెయ్యాలి?-1

కొన్ని అసాధారణ పరిస్థితులలో ఎవరు ఎలాగ నడుచుకుంటారో ముందే చెప్పటం కష్టం. భారత దేశంలో కొన్ని సాంఘిక రాజకీయ సంప్రదాయాలు పశ్చిమ యూరోపు దేశాలు కొన్నిటిలో కన్న ఆలస్యంగానె వాడుకలోకి వచ్చాయి. ప్రజాస్వామ్యానికి సంబంధించిన సంప్రదాయాలు వీటిలో అతిముఖ్యమయినవి. వ్యక్తి స్వాతంత్ర్యాలు ఎన్నో ప్రజా స్వామ్య, వ్యవస్థలో అభివృద్ధి చెందిన సంప్రదాయాలనుంచి వేరు చెయ్యటానికి వీలు కలిగించాయి.

1975 జూన్‌లో విధింపబడిన అత్యవసర పరిస్థితి లేక ఎమర్జెన్సీ ఒక్క దెబ్బతో ఈ సంప్రదాయాలని నాశనం చేసినట్టు ఎందరికో అనిపించింది. అంత తేలికగా ఎమర్జన్సీ విధింపు జరగటం ఆశ్చర్యం. బాధ, విషాదం ఎందరికో కలిగించింది. శ్రీమతి గాంధిని వ్యతిరేకించిన రాజకీయ వాదులు, వారి తోటివారు అనేకమందికి వలుగా జైలులో నిర్బంధింపబడిన సంగతి సెన్సారు పద్ధతి వలన రహస్యంగానే ఉండి పోయింది. నియంతృత్వం కొనసాగే రాజ్యాలలో కూడా చట్టాలంటూ కొన్నిఉంటాయి. వాటిని కొందరు 'పెద్దవారు' ఉల్లంఘించవచ్చు. (ఉల్లంఘించిన సంగతి జనసామాన్యానికి తెలియక పోవచ్చు) కాని ఇతరులు ఈ పని చెయ్యటం తేలిక కాదు. అత్యవసర పరిస్థితి కొనసాగిన కాలంలో దానికి బద్ధపడని వారు తరమాండి చట్టవిరుద్ధమయిన కార్యాలకి తెగించలేక నిస్సహాయంగా ఉండిపోయారు. దీని గురించి ఇంతకన్న లోతు వ్యాఖ్య చెయ్యటం ఫలవంతం కాక పోవచ్చు.

నిస్సహాయంగా లేక ఉదాసీనంగా ఉండిపోయిన వారిసంగతి సరే. ఎమర్జన్సీని సమర్థించిన వారి సంగతి ఏమిటి? వారిలో రెండు తెగల వారు ఉన్నారనిపిస్తుంది.

ఒక తెగవారు నిజంగానే వ్యక్తి స్వాతంత్ర్యం ప్రజాస్వామ్యం వంటి నాటివాద నమ్మకం లేని వారు. పరిపాలన సౌకర్యం, సంస్కరణ— ఇవన్నీ కూడా నయంమీద కాక భయం నీడనే జరగాలని వారు నమ్ముతారు. బలీసం నమ్మినటు మాటాడుతారు. వారి సంగతి సరేసరి.

రెండవ తెగవారి సంగతేమిటి? వీరిలో కాంగ్రెసు నాయకులు కొందరు ఉన్నారు. ఈ నాయకులు అందరూ తమ రాజకీయ జీవితంలో దమన నీతినే సమర్థించిన వారు కాని, బ్రిటిషువారికి భయపడి వారితో సహకరించిన వారు కారు.

కాని, 1969 నుంచి 1977 దాకా వీరు ఒక దృష్టితో చూస్తే తెగింపు లేకుండానె వ్యవహరిస్తూ వచ్చారని అంగీకరించక తప్పదు. ఇటువంటి వారి నడవడే అర్థంకాదు.

వారి నడవడిని గురించి ఆలోచించినప్పుడు దృష్టిని 1969 దాకానే కాక ఇంకా కొంచెం వెనక్కి కూడా సారించటం అవసరం.

భారత దేశంలో కాంగ్రెసు పార్టీకి అద్వితీయమయిన స్థానం ఉండేది. గాంధి గారు, పండిత నెహ్రూ, బాబూరాజేంద్ర ప్రసాద్ వంటి నాయకులతో సంబంధం ఉన్న రాజకీయ సమస్యగా ఇది చెప్పనలవి కాని వలుకుబడి, పేరు కలిగి ఉండేది. జవహర్‌లాల్‌నెహ్రూ నాయకత్వం కింద కాంగ్రెసు పార్టీ కొన్ని విధానాలని అవలంబించటం ప్రారంభించింది. ఇవి ప్రభుత్వం అధికారాన్ని పెంచి వ్యక్తి స్వాతంత్ర్యాలకి హాని పరిమించగలవని కొందరు హెచ్చరిస్తూనే వచ్చారు కాని వారి హెచ్చరికలు అంతగా పని చేయలేదు.

జవహర్‌లాల్ నెహ్రూ మీద బ్రిటిషు సంప్రదాయాల ప్రభావం ఎక్కువ. నీటికి తోడు గాంధిగారి ప్రభావం కూడా ఎంతో ఉండేది. ఈ రెండిటి వలన ఆయన మొత్తం మీద దేశంలో ప్రజా స్వామ్య భావాలకి విరుద్ధంగా ఉండేవద్దతులు కొన్ని మితిమీరకుండా ఉండటానికి తోడుపడ్డారనవచ్చు.

తోడుపడినప్పటికీ ఆయన జీవిత కాలంలోనే రాజకీయాలలో వచ్చిన కొన్ని మార్పులు, అవసరాల వలితంగా జవహర్‌లాల్ నెహ్రూ ప్రజాస్వామ్య వ్యవస్థపట్ల అంత విశ్వాసం కలవారుగా చెప్పలేని ప్రాంతీయ కాంగ్రెసు నాయకులని వెనుకకి తీసుకు వచ్చారు. ఉత్తరాదిలో జవహర్‌లాల్ నెహ్రూ బలం కొంత తగ్గటంతో ఆయన దక్షిణాది నాయకులని కొందరిని దగ్గరికి తీసుకున్నారు. కామరాజనాడార్‌కి ఒకప్పుడు చాలా బలుకుబడి రావటానికి జవహర్‌లాల్‌నెహ్రూ చాలా సహాయ పడ్డారంటే అతిశయోక్తి కాదు. వీరు (మొత్తం మీద) రాజకీయాల పోటీలో అరితేరిన వారే కాని సిద్ధాంతాలని నమ్ముకుని వాటి ప్రకారం నడిచే వారనటానికి వీలు లేదు. రామపట్టనినాదాలుగా చెలామణి అవుతున్న కొన్నిటి ప్రచారం ద్వారా కూడా వారు కొంత పేరు తెచ్చుకోవ గలిగారు.

(ఈ సందర్భంలో 'సిండికేట్' అన్న మాటని జ్ఞాపకం చేసుకొనవచ్చు.

అమెరికాలో నేరస్తుల నాయకులు కొందరు కలిసి తమ పనులని పెద్ద వ్యాపార పద్ధతిగా నడుపుతారని ప్రతీతి. వాళ్ల మాటాని 'సిండికేట్' అంటారు.

ఇప్పుడు అక్కడ 'మాఫియా' అన్న పదానికి మంచి ప్రాచుర్యం వచ్చింది. కామరాజనాడారు నంజప్పరెడ్డి, అతుల్య ఘోష్, ఎస్. కె. పాటిల్, నిజలింగప్పలు సిండికేట్. నాయకులుగా పేరు పొందారు.)

వీరితో పోల్చి చూస్తే శ్రీమతి ఇందిరా గాంధి వర రాజకీయాలకి అతీతంగా కన్పించారు. అందుకనే, ఆమె సిండికేట్ నాయకులని అదుపులోకి తీసుకురావటం చాలామందికి బాగానే ఉన్నటు అనిపించింది. వివిధ రాష్ట్రాలలో సిండికేట్ నాయకుల వ్యతిరేకులకి కూడా ఈ పరిణామం నచికి వచ్చింది.

శ్రీమతి గాంధి ప్రధానమంత్రి అయిన ఆనతి కాలంలో నే ఒక ముఖ్యమయిన దోరణి బయట పడింది. భారతదేశం చరిత్రలో ఎందరో సంస్కర్తలు, పరిణామ వాదుల పేరు పొందారు. గాంధి గారు అహింసా మార్గాన్ని శోధించి, తమ వ్యక్తి జీవితంలో కొన్ని ఆదర్శాలని ఆచరణ ద్వారా పాటించి 'జాతి పితగా' 'మహాత్ముడు'గా దన బాహాళ్యం యొక్క ప్రేమాభిమానాలకి పాత్రులయ్యారు. జవహర్‌లాల్ నెహ్రూ కొన్ని పాశ్చాత్య బాణాలుగా పరిగణింప బడే వాటికి మంచి ప్రాచుర్యం కల్పించారు. కాని, ఈ ఇద్దరి కాలంలో లేక కాలాలలో భారత దేశంలో ద్వేషాలు చెలరేగితే అని వారి వలన మాత్రం కాదని అంగీకరించాలి. పండిత జవహర్‌లాల్‌నెహ్రూ ప్రధాన మంత్రిగా ఉండి మార్పులు కోరారు. దానికి దోహదాలు కలించటానికి కృషి చేశారు, కాని ఆయన వివిధ వర లమధ్య ద్వేషాలు చెలరేగేందుకు ప్రత్యేకంగా ఏమీ చెయ్యలేదంటే సత్యదూరం కాదు. మనం నివసించే సమాజంలో గాని, కార్మిక రంగంలోకాని, హరిజనుల సమస్యల నివసించే 1947 నుంచి 1964 దాకా చెప్పుకోతగిన ద్వేషాలు చెలరేగలేదంటే అతిశయోక్తి కాదు. (ఇంకా వుంది)

-పరిశీలకుడు

మన సినిమాలు

రు. 10 బహుమతి పొందిన రచన
మేకప్ ప్రభావం

నేటి మన తెలుగు సీరియళ్ళు 50 సం.పై బడిఉన్నప్పటికీ, మేకప్ వల్ల వెండితెరపై కేవలం 25 సం. యువకులవలె కన్పించుచూ, యుక్కోటి ఆంధ్రులను ఆపట్లోర పరచు చున్నారంటే అతిశయోక్తి లేదనుకొంటాను.

వి.వి.మోహన్, 26–403, చిన్న మార్కెట్టు, కర్నూలు–518001.

జవాన్లసంక్షేమనిధి: గవర్నరుచే ప్రారంభోత్సవం

హైదరాబాదు, సెప్టెంబరు 28: గవర్నరు శ్రీమతి శారదా ముఖర్జీ నిన్న నిక్కడ జవాన్ల, వారి కుటుంబాల సంక్షేమ నిధి సేకరణ కార్యక్రమానికి ప్రారంభం చేశారు. మొదట విరాళం ఇచ్చారు. హైకోర్టు న్యాయాధీశుల భార్యలు ఒక సంఘంగా ఏర్పడి ఈ విధి సేకరిస్తున్నారు.

ఆరోగ్య కేంద్రాలలో పిల్లలకు మందులు, టానిక్కులు ఇవ్వడం, స్త్రీలకు కుట్టు అల్లికం, కుట్టు నేర్పడం, నర్సరీ స్కూళ్లను ఇంకా సమర్థవంతంగా నిర్వహించడం కోసం కొన్ని పథకాలు ఆలోచనలో వున్నాయని సంఘం చెయిర్మన్ శ్రీమతి విలాస్ పాండూ విలేకరులకు తెలిపారు. 1976 నుంచి ఈ సంఘం మూడు నర్సరీ పాఠశాలలు, నాలుగుకుటుంబ ఆరోగ్య కేంద్రాలు, ఒక వస్త్ర విక్రయ కేంద్రం, ఏర్పాటు చేసిందని చెప్పారు. నిధిలో కొంతభాగం వికలాంగులయిన సైనికులకు సహాయంగా వినియోగించబడుతుంగన్నారు.

ఉద్యోగులందరికీ భద్రత కల్పించేచట్టం: కేంద్రంయోచన

పురపాలకి ఆరోగ్య అధికారి ఉద్యోగాల రద్దుకు ఆలోచన

చిత్తూరు, సెప్టెంబరు 28: రాష్ట్ర మంతటా పురపాలక సంఘాల ఆరోగ్య శాఖాధికారుల ఉద్యోగాలను రద్దుచేయాలనట్లు స్థానిక సంస్థలశాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు విలేకరులకు తెలియజేశారు. లక్ష్య సాధనకు ఈ ఉద్యోగాలు తోడ్పడడం లేదన్నారు.

చిత్తూరు పురపాలక సంఘం ఆరోగ్యాధికారి ఉద్యోగం ఇదివరకే రద్దుపరచింది. మళ్లీ ఎవరినయిన నియమిస్తారా? అన్న ప్రశ్నకు జవాబిస్తూ అలా అన్నారు. ఇప్పుడున్న పారిశుధ్య సిబ్బంది చాలునని, అధికారులు వారిచేత సరిగా పని చేయించడం ముఖ్యమని సూచించారు.

పోస్టల్ నడుపాయాలు

పోస్టల్ సూపరింటెండెంటు శ్రీ డి. లక్ష్మీ నరసయ్య విలేకరులతో మాట్లాడుతూ మారుమూల గ్రామాల ప్రాంతాలకు పోస్టల్ నడుపాయాలు లభించజేసే పథకం రూపొందించబడిందని తెలిపారు. సబ్— పోస్టాఫీసు తెరువబడగలదన్నారు.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28: పారిశ్రామిక సంబంధాల చట్టం క్రిందకి రాని ఉద్యోగులందరికీ కూడా ఉద్యోగ భద్రత కల్పించడానికి గాను ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక శాసనం చేయాలని ఆలోచిస్తోంది.

సమగ్రమైన పారిశ్రామిక సంబంధాల చట్టాన్ని రూపొందించేందుకు ఏర్పాటైన సంఘం ఈమధ్య సమావేశమైనప్పుడు ఈ విషయం ప్రస్తావనకువచ్చింది. ప్రతి ఉద్యోగికీ భద్రతవుండాలని ఈ సమావేశంలో పలువురు సభ్యులు విజ్ఞప్తిచేశారు. పారిశ్రామిక సంబంధాల చట్టం క్రిందికి రాని ఉద్యోగులందరికీ కూడా ఏదోవిధంగా భద్రత కల్పించడం అవసరమనే విషయంపై ఈ సమావేశంలో అంగీకారం కుదిరింది. అయితే యజమానుల ప్రతినిధులు ఈ ప్రతిపాదనను వ్యతిరేకించారు, రాష్ట్రప్రభుత్వాలకూడా ఇటువంటి సిబ్బందికి చట్టంద్వారా భద్రత కల్పించవలసి వున్నదని అంగీకరించాయి.

బ్రాంచి పోస్టుమాస్టరు తన పోస్టాఫీసులో పని ప్రారంభించడానికి ముందు ప్రక్కనే వున్న మరో గ్రామానికి వెళ్లి అక్కడ రెండు గంటల సేపు పని చేస్తాడని చెప్పారు. మదనపల్లెలోని అప్పారావు పేటలో క్రొత్తగా సబ్ పోస్టాఫీసు తెరువబడగలదన్నారు.

రాష్ట్రంలో మరో 500 మెగావాట్ల విద్యుదుత్పత్తి: ముఖ్యమంత్రి ప్రకటన

విశాఖపట్నం, సెప్టెంబరు 27: వచ్చే సంవత్సరం మార్చినాటికి, రాష్ట్రంలో అదనంగా మరో 450 మెగా. నుంచి 500 మెగావాట్‌లవరకు విద్యుదుత్పాన స్తోమత సృష్టించబడగలదని, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నేడు ఇక్కడ ప్రకటించారు.

రాష్ట్రంలో ప్రస్తుతం విద్యుదుత్పాన స్తోమత 1300 మెగావాట్లకు కొంచెం ఎక్కువగా ఉన్నది.

కొత్తగూడెం థర్మల్ విద్యుత్‌కేంద్రంలో వచ్చేనెల కొత్తగా 60 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించగలదని, ఆ తరువాత దిగువసీలేరు జలవిద్యుత్ ప్రాజెక్టులో 110 మెగావాట్ల మరొక యూనిట్ ఉత్పత్తి ప్రారంభించగలదని, ముఖ్యమంత్రి వివరించారు. నాగార్జునసాగర్ విద్యుత్ కేంద్రంలో మొదటివిభాగంలో ఈ సంవత్సరం డిసెంబర్‌లో ప్రారంభించబడుతుంది.

సింగరేణి రంగంలోని 95 వత్తుల థర్మాపాయల ఖర్చుతో కొనడిన ఆలం కర్మాగారానికి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. విద్యుచ్ఛక్తిని నిలకడగా సరఫరా చేసే పరిస్థితి సక్రమంగా సాగేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలకు, యితర రాష్ట్రాల వారికి! కూడా హామీ ఇచ్చారు.

ఈ సంవత్సరంనుంచి విద్యుచ్ఛక్తి కొరత ఆనేది లేకుండా చూచేందుకు, ప్రభుత్వం సాయశక్తులా కృషి చేస్తున్నదని ముఖ్యమంత్రి ప్రకటించారు.

ఈ దృష్ట్యా, పారిశ్రామికవేత్తలు తమ నడవడికలను పూర్తిగా సర్దివేసియోగం చేసుకొని, రాష్ట్ర పారిశ్రామీకరణకు తోడ్పడవలసిందిగా పారిశ్రామికవేత్తలకు ముఖ్యమంత్రి విజ్ఞప్తిచేశారు.

దేశంలో అన్నిచోట్ల కంటే ఆంధ్రరాష్ట్రంలో పారిశ్రామిక వాతావరణం మెరుగుగా ఉన్నదని అన్నారు. కార్మికులకు, పనివేళలకు సంబంధాలు మేలుగా ఉంటున్నవి.

తగిన విద్యుచ్ఛక్తి నీటి సమస్యలు పాగించబడుతున్నవి. రాష్ట్రంలో పారిశ్రామీకరణకు అవసరమైన అనుబంధ సదుపాయాలు సమకూర్చబడి ఉన్నవి.

అయితే కేంద్ర రంగం, ప్రభుత్వ రంగం సంస్థలు కొన్ని చిన్నరకం విభాగాలకు తగినంతగా ప్రోత్సాహం ఇవ్వటం లేదని ముఖ్యమంత్రి విచారం వ్యక్తంచేశారు.

రాష్ట్రంలోని అనుబంధ పరిశ్రమల నుంచి, అమ్మకపు ప్రదారుల నుంచి కొనుగోలు జరక్కపోవడం, ఎలక్ట్రికల్ సామగ్రి ఉత్పత్తి రంగానికి అవుటింగ్ ఆర్డర్‌కు, ప్రభుత్వం అందివరకే సూచించటం జరిగిందని, ఈ సందర్భంలో ముఖ్యమంత్రి తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖలకు కూడా ఈ సందర్భంలో ఆ విధమైన ఆదేశాలు ఇవ్వటం జరిగిందని కూడా ముఖ్యమంత్రి వెల్లడించారు.

రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి అవసరతను సాధించ అధ్యక్షత వహించిన లఘు పరిశ్రమల శాఖామంత్రి శ్రీ సైదా రారాయణస్వామి నొక్కి చెప్పుతూ, పారుగువ ఉన్న శ్రీకాకుళం జిల్లాకు పరిశ్రమల విస్తరణ జరుపాలని ఉద్బోధించారు.

కేంద్రం యిచ్చే 15 శాతం సబ్సిడిని పూర్తిగా వినియోగించుకోవాలని, లఘు పరిశ్రమదార్లకు మంత్రి విజ్ఞప్తి చేశారు.

అంతకు ముందు కొత్త పరం—కోస్టల్ కెమికల్స్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎమ్. సి. రత్నం, కాంక్రీట్ త్వరకానికి తమవారమునకు మైనింగ్ రీజ తక్కణం మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పై కర్మాగారానికి 150 టన్నుల ఆలం ఫెరిక్, నాన్ ఫెరిక్ పొటాష్ మరియు అమోనియా ఉత్పత్తిచేసే స్తోమత ఉన్నది. దక్షిణాదిని ఇది అన్నిటికంటె పెద్ద ఆలం కర్మాగారం. ఈ కర్మాగారానికి హిందూస్థాన్ జింక్ లిమిటెడ్ ప్రభుత్వ రంగం సంస్థ గంధకి ఆమ్లాలను సప్లయి చేస్తున్నది.

లేఖలు

కంట్రాక్టర్లపై సేల్సు టాక్సు

ఆర్యా! ప్రభుత్వం కంట్రాక్టర్లపై సేల్సు టాక్సు విధించినారు. యిలాగే 1974 లో కంట్రాక్టర్లపై సీనరేజి టాక్సు విధించిరి, అందుపై కంట్రాక్టర్లు కోందరు కోర్టులకు వెళ్లినారు. జి. వో. ల ప్రకారంగా కంట్రాక్టర్లు సీనరేజి టాక్సు కట్ట నరవసరంలేదని ప్రభుత్వానికి మెమోరాండం ఇవ్వడం, అనేక సందర్భాలలో రాష్ట్ర మంత్రులను కలసి విన్నవించడం జరిగినను ఇంతవరకూ ప్రభుత్వం రద్దు పర్చలేదు. అప్పటి నుంచి ప్రభుత్వంవారు తయారుచేసే ఎస్టిమేట్లలో సీనరేజి టాక్సును కలుపుతూ ఎస్టిమేట్లు చేస్తున్నారు. ఆ ప్రకారమే సేల్సుటాక్సు కూడా ఎస్టిమేట్లలో కలసినట్లయితే కంట్రాక్టర్లు సేల్సుటాక్సు కట్టవచ్చును. అందు విమిత్తం రాష్ట్ర వ్యాపితంగా వస్తున్నం చేస్తున్న పనులు నిలుపు చేయుటకు, ఇకముందు పిలువబడే టెండర్లను నిలుపుదల చేయు విమిత్తం రాష్ట్ర సమావేశం చర్చించుటకు విజయవాడలో ఈనెలలో ఏర్పాటు చేసి (తగిన చర్యలు గైకొనుటకు) ప్రభుత్వాధికారులను కలిసి మెమోరండం ఇచ్చుటకు, ఒక కమిటీని నియమిస్తిమి. ఇప్పటికి కొన్ని జిల్లాలలో సేల్సుటాక్సు కట్టమని వుత్తర్వులు జారీ అయినాయి. మరి కొన్ని జిల్లాలకు వుత్తర్వులు జారీ కానున్నాయి.

వై. జి. లోన్ రాష్ట్ర కంట్రాక్టర్ల సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు కొంపు ఆఫీసు, రాజేంద్రనగర్, (గుడివాడ)

రోడ్లేనా?

ఆర్యా! విజయవాడ పన్ టవున్‌లో శంకర్ శేవ్ నుంచి కాళేశ్వరరావు మార్కెట్టు వచ్చే మెయిన్ రోడులో అరటి పండ్ల దుకాణమువారు అరటి ఆకులను రోడ్డుకు మధ్యగా పెద్ద పెద్ద కుప్పలుగా వడవేయుచున్నారు. అక్కడ కాకుండా కాళేశ్వరరావు మార్కెట్టు వద్ద సిటి బస్సులు ఆగేచోటు వద్ద కూడా పెద్ద పెద్ద కుప్పలుపోయుచున్నారు. ఈ రోడ్డుమీద సామాన్య ప్రజలు వెళ్లటకు చాలా అసహ్యంగా కొనుచున్నారు. అది ఘోరమైన కంపు కొట్టుచున్నది. ముక్కులు పగిలిపోవుచున్నవి. వారు రోడ్డుమీదే వాటిని పట్టపగలు తగులపెట్టుచున్నారు. పెద్ద పెద్ద మంటలు లేచుచున్నవి. సైకిలు రిక్షాలుమీద పోవుచున్నప్పుడు ఎక్కడ బట్టలు అంటుకొనిపోతాయో అని భయపడవలసివస్తున్నది. ఆ రోడ్డు వన్ వేట్రాఫిక్ అగుటచే కార్లు, రిక్షాలు ఆటుపోలేక పోవుచున్నవి. అదే ప్రదేశములో రోడ్డువారి స్వంతమయినట్లు లారీలు వాళ్లు ఎక్కడ పడితే అక్కడ ఆపి రిక్షాలు పోనీక సామాన్య ప్రజలకు ఆటంకమును కలుగచేయుచున్నారు. అందుచేత యిది పోలీసు డిపార్టుమెంటు వారు, విజయవాడ మునిసిపాలిటి వారు కలసి కృషిచేసి ప్రజలకు సౌకర్యము కలుగచేస్తారని ఆశిస్తాను.

గుండా ధర్మారావు 164, వస్త్రాలు, విజయవాడ- 1.

ఆస్తులు ప్రకటన ఏమైనట్టు?

ఆర్యా! కేంద్రంలో జనతా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రాదాపు ఆరు నెలలు కావస్తున్నా, కేంద్ర మంత్రుల ఆస్తుల వివరాలు ప్రకటించక పోవటం చాలా విచారకరి విషయం. జనతాపార్టి అధికారంలోకి వచ్చిన తరువాత, వారి ఎన్నికల ప్రణాళికలోని వాగ్దానాలను ఒక టొక టిగా నెరవేర్చుతున్నారు. సంతోషించవలసిన విషయం. కాని కేంద్ర మంత్రుల ఆస్తుల వివరాలు (తేలికపని అయినా) ఇంతవరకు ప్రకటించక పోవటం, ప్రజలకు ఆశ్చర్యం, అనుమానం కలుగుతూ ఉన్నది. అందువలన యాత్ర సమయం లోపలే 20 వేనప్పుడే అప్పు దగ్గరకు వెళ్లడానికి తగిన ఏర్పాట్లన్నీ చేసి ఉన్నాను. అయోధ్యలో బయలుదేరినది మొదలు గంగ ఒడ్డు వరకు బాటలు బాగుచేయించడం వాటికి రక్షకులను ఉంచడం అయింది. పల్లెల నుంచి వెట్టివండ్రు వచ్చి పనులు చేశారు. అలాగే ఏ నాటికానాడు కూలి పుచ్చుకుని కష్టపడి పనిచేసే రోజు కూలీలు మా అరణ్య యాత్రకు వక్కగా త్రవలు ఏర్పాటు చేశారు. కనుక ఇక యిక్కడికి నా పట్టాభిషేక వార్త కి స్వస్తి చెప్పి బయలుదేరడమే నాకిష్టమైన పని అని మనవి చేస్తున్నాను.

(దీనివల్ల భరతుడు అన్న దగ్గరకువెళ్లడ మనకు మార్గ శోధన రక్షణలు ఏర్పాటు చెసినట్లు ఏసిస్మ మహామునికి తెలియదని అనుకొనాలి.)

(విష్టి: వెట్టివారి వాడు. కర్మాంతికుడు: పని అయిన వెంటనే కూలి తీసుకునేవాడు)

(సశేషం)

అయోధ్యకాండ

యామిజాల పద్మనాభస్వామి

82 వ సర్గ

సర్వోపాయంతు వర్తిష్యే
నివివర్తయితుం బలాత్
నమక మార్య మిశ్రాణాం
పాదావాం గుణవత్తరామ్ 19

ఆ మహనీయునిపై నాకు గల భక్తినీ, గౌరవమునూ, ప్రేమనూ అతని పాదాలపై సమర్పించి కుల సంప్రదాయమును, రాజకీయ శాస్త్ర మర్యాదను, సనాతన ధర్మమును నాకు తెలిసినంత వరకు ఆయనకు విన్నవించి ఇక్కడకు వచ్చే ప్రయత్నం అంతా మీ యెదుట చేస్తాను. చూస్తారు కదా పెద్దలందరున్ను.

విష్టి కర్మాంతకా స్వర్యే
మార్గ శోధక రక్షకా:
ప్రస్థాపితా మయా పూర్వం
నమక కార్యార్థ మిత్రాణాం
పాదావాం గుణవత్తరామ్ 20

ఆ మహనీయునిపై నాకు గల భక్తినీ, గౌరవమునూ, ప్రేమనూ అతని పాదాల పై సమర్పించి కుల సంప్రదాయమును, రాజకీయ శాస్త్ర మర్యాదను, సనాతన ధర్మమును నాకు తెలిసినంత వరకు ఆయనకు విన్నవించి ఇక్కడకు వచ్చే ప్రయత్నం అంతా మీ యెదుట చేస్తాను. చూస్తారు కదా పెద్దలందరున్ను.

(సశేషం)

జనతా ప్రభుత్వ వైఫల్యం -చవాన్ నిశిత విమర్శ

మాడేరి సమస్య

ప్రతి క్రింది మా పూరి సమస్యలు పంపిన వారందరికీ ఒక నెల లోజులపాటు 'ఆంధ్రపత్రిక' పంపుతాము. సౌకర్యపు బట్టి విజయవాడ—హైదరాబాద్ ఎడిషన్ లలో ఏదో ఒకటి పంపగలము. ఈ సమస్యలను పోస్టు కార్డులపై మాత్రమే వ్రాసి పంపవలెను. (అరక్షర రాసిన వరికీరించబడవు.)

ఈడటం సమస్య

600 మంది ఆడవారు ఉన్న ఈడటంలో మరుగుదొడ్లు సౌకర్యం లేదు.

కొల్లు చంద్రమౌళి కుమార్, కేర్. కె. వెంకటరావు, ఈడటం, ఎలమంచిలి తాలూకా, పరవాడ సత్యవరం (విశాఖ) 531127.

నల్లపల్

రాజధాని వార్తలు

అధ్యాపకునికి విద్యార్థుల సన్మానం

హైదరాబాదు, సెప్టెంబర్ 26: ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ రీడర్ డాక్టర్ శ్రీ తంగిరాల వాసుదేవ శాస్త్రిని సికింద్రాబాద్ ఆర్ట్స్ అండ్ సైన్స్ గ్రాడ్యుయేట్ కళాశాల మంచి హైదరాబాదు ఈవెనింగ్ పోస్టు గ్రాడ్యుయేట్ కళాశాలకు బదిలీ చేసిన సందర్భంలో సికింద్రాబాద్ కళాశాల అధ్యాపక, విద్యార్థి బృందాలు ఘటనా వేడుకలు నభ చేశారు.

సికింద్రాబాద్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. ఎస్. మని తమ అధ్యక్ష వ్యాసంలో శాస్త్రి మహోపన్యాసులు, రీరులు, నిర్వాహకులు అని శ్లాఘించారు.

ఎకనామిక్స్ రీడర్ శ్రీ శివాజి మొక్కపాటి శ్రీ శాస్త్రిగారి పద్యాలు పఠనమై అనంతం మాత్రాన కొరుకుడు పడేవికావని, ఈ సమ్మాన సభను ఏర్పాటు చేయటంలో విద్యార్థులకు శ్రీ శాస్త్రిపై గల భక్తి ద్యోతక మవుతోందనీ అన్నారు.

తెలుగుశాఖ రీడర్ డా. శ్రీ ఎస్. వి. రామారావు ప్రసంగిస్తూ శ్రీ శాస్త్రి తమకు గురువులనీ, వారి ఆదర్శాలు, బోధన విధానం అనన్యసామాన్యమైనవని అన్నారు. బి. కాం. విద్యార్థి శ్రీ ఆర్. సూర్యనారాయణ శ్రీ శాస్త్రిని పై తరగతులకు అధ్యాపకుడుగా వరించడం అధికారులు వారి మనఃపూర్వకంగా చేసినట్లయిందన్నారు. బి. ఎస్సీ. విద్యార్థి శ్యామ్ సుందర్ శాంతి విద్యార్థిని విద్యార్థుల తరఫున వినతిపత్రం సమర్పించారు. శ్రీ శాస్త్రి సమ్మానానికి కృతజ్ఞత తెలుపుతూ తమకు దేశంలో ఎంత మనసైన సమ్మానాలు జరిగినా పూలతోటలాటి ఈ విద్యార్థుల సమ్మేళనం ఆనూర్యం, వారి నిష్కల్మష భావం, నిండైన భక్తి తన్ను మైమరపించాయి అన్నారు. రంగురంగుల వ్రాతలతో 'ఆంధ్ర కాలిదాసుకు స్వాగతం' అని విద్యార్థులు చిత్రీకరించారు. ప్రారంభ సంతరణ విద్యార్థి శ్రీ కృష్ణమాచార్యులు శ్రీ శాస్త్రిని పూలమాలాంకృతులను జేశారు.

విశ్వేశ్వర నవరాత్రులు

ఫతేదర్వాజా సత్యశ్రీ వేంకటేశ్వరస్వామి కళాకారుల వీరకంటజ్ఞానోదయ గీతామృత భక్తి బోధ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో, శ్రీమతి డి. పుష్పా యాదగిరి రావు ప్రారంభోత్సవం చేసి, శ్రీవర నారదీ తీర్థంలో ఏర్పాటైన విశ్వేశ్వర నవరాత్రులు ఆయ ప్రదేశంగా జరిగాయి. భక్తి జ్ఞాన మృత గీతాలను పరమభక్తి శ్రీ కూతూరు నీల కంటరావు, తీయని గొంతుతో ఆలపించారు. శ్రీ కృష్ణమూర్తి, శ్రీ సుల్తాన్ బృందాల వారు, సంగీత సంగీత అకాడమీ లంగర్ హౌజ్, శ్రీ వేంకటేశ్వర సంగీత మండలి, శ్రీయుతులు లలిత్ మోహన్ కజుల్ కార్యక్రమాలు పాల్గొన్నారు. శ్రీ ఎం. రవీందర్ వందన సమర్పణతో మహోత్సవాలు ముగిసి పోయాయి. ఇదివరకు నుండి ఆయి పునరుద్ధరణ ఈ సంఘ ముఖ్యోద్దేశం.

వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం

రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (వైద్య ఆరోగ్య శాఖ బ్రాంచి) ఎన్నికలు కేంద్ర సంఘం అధ్యక్షులు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ అధ్యక్షతలో జరిగిన సభలో 1977-78 కి ఎన్నికయిన వారు: గౌరవాధ్యక్షులు: శ్రీ టి. నరేందర్ రావు, అధ్యక్షులు: శ్రీ రమణులు, నిర్వహణ కార్యదర్శులు: శ్రీ మహమ్మద్ రాజీ, ఆడిట్ అధ్యక్షులు: శ్రీ బి. అప్పారావు, ప్రధాన కార్యదర్శులు: శ్రీ మహమ్మద్ వేణుగోపాల్, సంయుక్త కార్యదర్శులు: శ్రీ మహమ్మద్ షరీఫ్, సహాయ కార్యదర్శులు: శ్రీ మహమ్మద్ యూసుఫ్, కోశాధికారి: శ్రీ టి. సత్యయ్య.

శ్రీ కె. ఎం. జాన్ ఎన్నికపట్ల యువజనసంఘం హర్షం

హైదరాబాద్ నగర యువజన సంఘం అధ్యక్షులు శ్రీ మహమ్మద్ సర్వారేఖాన్, ప్రధాన కార్యదర్శి శ్రీ యూసుఫుద్దీన్, పాత బస్తీ అభివృద్ధి సంఘాధ్యక్షులు శ్రీ సదిరీ ఖిదూజీ కలిసి రాష్ట్ర జనతా పార్టీ కార్యవర్గ పునర్వ్యవస్థీకరణ చేసినందుకు నూతన కార్యవర్గంలో శ్రీ కె. ఎం. జాన్‌ను చేర్చినందుకు తమ హర్షాన్ని వెలిబుచ్చారు. (ప్రెస్: ఎస్. ఎస్.)

• • •

ఉద్యోగ పరిశ్రమను పబ్లిక్ యుటిలిటీ సర్వీస్‌గా సెప్టెంబర్ 23 నుండి 6 నెలల పాటు రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది.

శ్రీ లక్ష్మీనారాయణ యాదవ్ అభినందన సభ

వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ మంత్రి శ్రీ లక్ష్మీ నారాయణ యాదవ్ అభినందన సభ ఎర్రగడ్డలో శ్రీ టి. ఎల్లయ్య గౌడ్ అధ్యక్షతన గత గురువారం జరిగింది. ఇ. ఎస్. ఐ. తదితర ఆసుపత్రుల సిబ్బంది తమని ఏర్పాటు చేశారు.

ఆల్విన్ మెటల్ కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. ఎం. రామస్వామి, శ్రీ సత్య రాయణ, శ్రీ లచ్చన్న, సర్వశ్రీ పి. ఎస్. రాములు, పి. పీతేశ్ ప్రభృతులు వెనుకబడిన తరగతుల ప్రజల పక్షాన శ్రీ లక్ష్మీ నారాయణ యాదవ్‌కు గల పాలుభూరిని వారికి ఆయన చేసిన సేవలను ప్రస్తుతించారు. అలాంటివారిని వెనుకబడిన తరగతుల శాఖ మంత్రిగా నియమించిన ముఖ్యమంత్రిని అభినందించారు. శ్రీ లక్ష్మీ నారాయణ యాదవ్ ఉపన్యాసిస్తూ సమాధానమిచ్చారు. శ్రీ బి. శ్రీరాములు వందన సమర్పణ చేశారు.

సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సీనియారిటీపై పూర్తి పరిశీలన: లిమాయే సూచన

అహమదాబాద్, సెప్టెంబరు 28: సుప్రీంకోర్టు ప్రస్తుత న్యాయమూర్తుల సీనియారిటీ గురించి పునః పరిశీలన జరగాలని జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మధు లిమాయే సూచించారు.

నిన్న విలేకరులతో మాట్లాడుతూ గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ టి. ఎం. దేశాయ్‌ని సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా ప్రమోట్ చేయడం గురించిన వివరాలు తమకు తెలియవని, నిజంగా సీనియారిటీ సామర్థ్యం సీనియారిటీ తోసిపుచ్చబడినందే దానిని గురించి తమ పార్టీ శ్రద్ధగా పరిశీలిస్తుందని హామీ ఇచ్చారు.

"వెనుకటి కాంగ్రెస్ ప్రభుత్వం గత నాలుగేండ్లలో రాజకీయ దృష్టితో పెక్కుమంది న్యాయమూర్తుల నియమకాలు చేసింది. కనుక అసలు న్యాయమూర్తులందరి సీనియారిటీ పరిశీలించకుండా గత నియామకాల మంచి చెడ్డలను గమనించకుండా వాటన్నిటినీ ఆమోదించండం భావ్యమా ? అయినా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎం. హెచ్. బేగ్ వచ్చే ఏప్రిలలో రిటైర్ అవుతారు. కనుక న్యాయమూర్తుల నియమాకం వ్యవహారాన్నంతా గత్యంతరం లేక వాయిదా వేయటం అధికారులు ఆలోచించవలసి వుంటుంది. అసలు గణకీయ దృష్టితో జరిగే నియమకాలు, నేను వ్యతిరేకిని. సుప్రీంకోర్టు న్యాయమూర్తి సీనియారిటీ అనేది అంత అంగీకరించిన సూత్రమే. కాని సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియమంలో ఇది పాటించడం లేదు. కే. కే. మ్యాథ్యూ, కుమార్ సంగతులు కూడ ఈ సూత్రాన్ని ఆమోదించారు.

కాంగ్రెస్‌న యకుని జలు సోదా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ అంజాద్ అలీ పూర్లో లేవవుడు గురు తెలియని వ్యక్తులు ఆయన ఇంట్లో దొరబడి, అల్లంలో సోదాలు వెళ్ళినట్లు తెలుస్తున్నది.

ఆయన కలకత్తా వెళ్ళి విన్న రాత్రి తిరిగి వచ్చారు. తన సమ్మేళనాన్ని వెళ్లు నెదురుగా ఏడి ఉన్నాయని, అంతకు ముందు సోదాలు పోతేదని, ఎవరో తమ ఇంటిని సోదాలు వెళ్ళినట్లు కమమ్మన్నదని సమాచార విలేకరికి తెలియజేశారు.

గదుల తలుపులు, బీరువాలు పెరగ్గొట్టి బడి ఉన్నాయి. కాగితాలు నీముకని వెళ్ళి పోవడమో, పాడు చేయడమో జరిగినట్లు అనుమానాలు, పెట్టెలు పెరగ్గొట్టారని, గదులలో తన దినుసులు, తన భార్య నగలు, కొన్ని నగలు వెళ్ళి పోయినట్లు కనిపిస్తున్నాయని, తమ పిల్లలు, బంగారాలను గదులలో ఖర్చం వచ్చినట్లు ఏమీ వేకారని ఆయన చెప్పారు.

కలకత్తా నుండి తిరిగి వచ్చిన వెంటనే ఆయన పోలీసులకు ఈ విషయమై ఫిర్యాదు చేశారు. దుండగుల ఉద్దేశం ఏమిటో తాను చెప్పలేనని ఆయన అన్నారు.

గాంధీజయంతినాడు జూనియర్ లెక్చరర్ల నిరాహారదీక్ష

హైదరాబాదు, సెప్టెంబరు 28: తమ కరికలను ప్రజల దృష్టికి తీసుకువచ్చేందుకు (ప్రభుత్వ జూనియర్ లెక్చరర్లు అక్టోబరు రెండవతేదీ ఒక్కరోజు తాంసంగా నిరాహారదీక్ష జరపాలని నిర్ణయించినట్లు కేంద్ర కార్యాచరణ సంఘం తెలియజేసింది. రు. 700—1000 స్కేలు జూనియర్ లెక్చరర్లందరికీ ఇవ్వాలనే కోరిక విషయంలో (ప్రభుత్వం జాప్యం చేస్తున్నందుకు కన్వీనర్ శ్రీ ఎస్. డి. సుబ్బారెడ్డి నిరసనను తెలియజేశారు.

కాంగ్రెస్ యకుని జలు సోదా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ అంజాద్ అలీ పూర్లో లేవవుడు గురు తెలియని వ్యక్తులు ఆయన ఇంట్లో దొరబడి, అల్లంలో సోదాలు వెళ్ళినట్లు తెలుస్తున్నది.

ఆయన కలకత్తా వెళ్ళి విన్న రాత్రి తిరిగి వచ్చారు. తన సమ్మేళనాన్ని వెళ్లు నెదురుగా ఏడి ఉన్నాయని, అంతకు ముందు సోదాలు పోతేదని, ఎవరో తమ ఇంటిని సోదాలు వెళ్ళినట్లు కమమ్మన్నదని సమాచార విలేకరికి తెలియజేశారు.

గదుల తలుపులు, బీరువాలు పెరగ్గొట్టి బడి ఉన్నాయి. కాగితాలు నీముకని వెళ్ళి పోవడమో, పాడు చేయడమో జరిగినట్లు అనుమానాలు, పెట్టెలు పెరగ్గొట్టారని, గదులలో తన దినుసులు, తన భార్య నగలు, కొన్ని నగలు వెళ్ళి పోయినట్లు కనిపిస్తున్నాయని, తమ పిల్లలు, బంగారాలను గదులలో ఖర్చం వచ్చినట్లు ఏమీ వేకారని ఆయన చెప్పారు.

కలకత్తా నుండి తిరిగి వచ్చిన వెంటనే ఆయన పోలీసులకు ఈ విషయమై ఫిర్యాదు చేశారు. దుండగుల ఉద్దేశం ఏమిటో తాను చెప్పలేనని ఆయన అన్నారు.

ఆవతారిణి, అధ్యక్షులు (శ్రీ నరసింహులు)కు సంగీతకారిణి శ్రీమతి హైదరాబాదు విమాన ప్రయాణంలో ఏర్పాటుగా (ప్రదర్శించిన) శ్రీ, జనతా యకులు (శ్రీ గౌతు లచ్చన్న), (శ్రీ పాగి సూర్యనారాయణరాజు), శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ, శ్రీ కీజర్ సింగ్‌కు, (శ్రీ పెరుమాళ్ల రాజు), (ప్రభృతులను చిత్రంలో మీరవచ్చు.

రు. 25 కోట్లతో బలహీన వర్గాలకు ఇళ్ళస్థలాలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 28: పేదలకు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పట్టం కట్టిన నిత్యం, సమ్మకమే లోకపాల ఎన్నికలలో విజయానికి కారణమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అన్నారు.

ఈ వర్గాల అభివృద్ధికోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేయగలదని ఆయన హామీ ఇచ్చారు. బలహీన వర్గాలకు 17000 ఇళ్లస్థలాల పట్టాలను పంపిణీ చేసిన అనంతపురం జిల్లా బహిరంగ సభలో మాట్లాడుతూ, ఎలా ప్రభుత్వాన్ని తట్టుకుని కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్‌లో మన విజయాన్ని ఎలా సాధించగలిగిందని ఇతరుల ముఖ్యమంత్రులనుమనా పేశారో అనేకమంది తమను అడిగారని, బలహీన వర్గాలవారు మాకు వోటు వేశారని తాము వారికి మనాదాసు చెప్పామని ముఖ్యమంత్రి తెలిపారు.

బలహీన వర్గాలకు, పేదలకు ఇళ్ళస్థలాలు ఇవ్వడానికి గాను వర్తమాన సంవత్సరంలో (ప్రభుత్వం రూ. 25 కోట్లు అర్పు చేయనున్నట్లు, ముఖ్యమంత్రి చెప్పారు. గడచిన 17 సంవత్సరాలలో అందుకు అర్పు చేయబడినది కేవలం రూ. 1.5 కోట్లు మాత్రమే నని ఆయన అన్నారు.

కేవలం ఇళ్ళస్థలాలు మాత్రమే గాక, ఇళ్ళు కట్టుకోడానికి సహాయం అందించేలా [illegible] అని శ్రీ వెంగళరావు సూచించారు.

విశాఖ ఉక్కు కార్మాగారం నిర్మాణ కార్యక్రమాన్ని త్వరితం చేయాలన్న కోరికగురించి ప్రస్తావిస్తూ, విశాఖ ఉక్కు కర్మాగారం వచ్చి తీరుతుందని ముఖ్యమంత్రి అన్నారు.

ఆంధ్రులు ఈ విషయంలో క్షణి నిత్యం లో వున్నారని, విశాఖ కర్మాగారాన్ని ఇక్కడి నుంచి, మరో చోటికి మార్చే పోరాటాలను శ్రీ పట్టాభిరామ్ (కేంద్ర ఉక్కుగనుల మంత్రి) నుంచి చేయబోరని తాను నమ్ముతున్నానని ముఖ్యమంత్రి అన్నారు.

విద్యార్థుల గలాటా

రూ. 116 లక్షల వ్యయంతో ఆంధ్రప్రదేశ్ రోడు రవాణా సంస్థ నిర్మించిన లక్డీ స్టేషన్‌కు ముఖ్యమంత్రి నిన్న సాయంత్రం (ప్రారంభోత్సవం చేశారు. ఈ సభ ప్రారంభం కావడానికి గంటముందునుండి భారత విద్యార్థి సమాఖ్యకు చెందిన విద్యార్థులు కేకలు, ఈలలతో గలభా (ప్రారంభించారు. నిశాఖపట్నం టీ బస్సులను జాతీయం చేయాలి అని వారు నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి విద్యార్థుల కోరికను (ప్రభుత్వం పరిశీలించగలదని హామీ ఇచ్చారు.

రాజ్ నారాయణపై 'అసూయ'

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28 దేశంలోని వార్త పత్రికల్లో కార్టూన్లపై (శ్రీ రాజనారాయణ 'గుత్తాధిపత్యం' తెలుసుకున్నవారని వ్యయిశాఖామంత్రి శ్రీ లాల్ భూషణ్ బుధవారం క్యాబినెట్ మంత్రుల సమావేశంలో పేర్కొన్నారు. ఆరోగ్య మంత్రి 'చర్య' గుత్తాధిపత్యం నివారణ చట్టం (కిందకు రాదా అని కూడా ఆయన అడిగారు.

(శ్రీ రాజనారాయణ నిర్మాణానికి ఏమీ సమాధానం చెప్పాలో తెలియక శ్రీ రాజనారాయణ్ మాటలకు తడుముకున్నారు. "ఈ రోజు కూడా ఢిల్లీ దిన పత్రికల ఒక దానిలో ఆయనపై కార్టూన్ వేసింది" అని శ్రీ జగ్జీవన్ రామ్ అన్నారు.

పత్రికలు ఇలా ఎందుకు తన వెంట పడుతున్నదీ అర్థం కావడం లేదని శ్రీ రాజనారాయణ్ సమాధానం చెప్పుకున్నారట.

ఈ సమావేశంలో (ప్రధాని శ్రీ దేశాయ్ పత్రికలపై శ్రీ రాజనారాయణ్ తోటి మంత్రులతో ఇంగ్లీషులో మాట్లాడడం మరొక విశేషం.

దుర్భిక్ష పరిస్థితి: రైతుల ఆందోళన

హైదరాబాదు, సెప్టెంబరు 28: రాష్ట్రంలో ఏర్పడిన తీవ్ర దుర్భిక్ష పరిస్థితి గురించి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు వద్దకు (ప్రతినిధి వర్గాన్ని పంపించి, విజ్ఞప్తిని సమర్పించాలని ఇవాళ ఇక్కడ జరిగిన రాష్ట్ర వ్యవసాయదారుల సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం తీర్మానించింది. ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ టి. పురుషోత్తమరావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

వివిధ (ప్రాంతాలనుంచి వచ్చిన 100 మంది (ప్రతినిధులు తమ తమ (ప్రాంతాలలో దుర్భిక్షం ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. వ్యవసాయ రాబడులు సమస్యలు చర్చించేందుకు వచ్చే నెలలో రైతు సదస్సు ఏర్పాటు కాగలదని ఈ సమావేశం [illegible] పేర్కొంది.

నూఢిల్లీ, సెప్టెంబరు 27: నీతి వ్యవస్థ, పీ తేశాలపై ఎంతో అన్న స్వామి వివేకానందుని సందేశాలలో కూడా ఇదే విజ్ఞాత్మక సందేశాలు ఇవాళ (ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయి విడుదల చేశారు.

చిత్తూరు, ప్రొద్దుటూరులలో రు. 7 కోట్లతో పాడి పరిశ్రమలు

విశాఖపట్నం, సెప్టెంబరు 28: (గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పెరుగు పరచడానికి చిత్తూరు, ప్రొద్దుటూరులలో రెండు పాడి పరిశ్రమలు నెలకొల్పబడనున్నట్లు, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు వెల్లడించారు. ఒక్కొక్కదానికి రూ. 3.5 కోట్లు, ఖర్చు కాగలదని ఆయన చెప్పారు.

రూ. 138 కోట్ల వ్యయంతో నెలకొల్పబడిన పాడిపరిశ్రమకు (పారంభోత్సవంచేస్తూ, ఆనమంగళకమైన పుత్రులను (పోత్సహించినప్పుడే (గామీణ ఆర్థికవ్యవస్థను పెరుగు పరచడం సాధ్యమని (ప్రభుత్వం గట్టిగా విశ్వసిస్తుందని ఆయన చెప్పారు. పాడి పరిశ్రమ, కోళ్ళ పెంపకంపట్ల (గామీణులలోని పేదల ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచడానికి విశేషంగా ఉపకారాలు పుస్తాయని శ్రీ వెంగళరావు అన్నారు.

నిశాఖలో రూ. 1500 కోట్ల పెట్టుబడితో ఒక్క కర్మాగారం నెలకొల్పినప్పటికీ అందులో 10వేల మందికన్నా ఉద్యోగాలు రావని, పాడిపరిశ్రమ, కోళ్ళ పరిశ్రమలలో రూ. 10 కోట్లు పెట్టు బడి పెడితే లక్షలాది (ప్రజలకు ఉపాధి లభించగలదని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ సభకు విదు చుక్కి, పశుసంగాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ జి. రాజారాం అధ్యక్షత వహించారు. వచ్చే నెలలో పాడి పరిశ్రమ జరుగుతుందని తెలియ జేశారు. వచ్చే నెలలో హైదరాబాదులో ఈ పద్ధతి (ప్రవేశపెట్టబడుతుందని ఆయన చెప్పారు.

రాష్ట్రప్రభుత్వ బస్సులపై పిటీ జనతాపార్టీ డిమాండ్

హైదరాబాద్, సెప్టెంబర్ 27: రాజధానిలోనూ, నివాళులలోనూ శాంతి భద్రతల పరిస్థితి దిగజారి పోతున్నందున రాష్ట్ర ప్రభుత్వాన్ని తక్షణం బర్తరఫు చేసి (ప్రజలలో విశ్వాసాన్ని పునరుద్ధరించాలని ఇక్కడ జరిగిన పీటీ జనతాపార్టీ సమావేశం కేంద్రాన్ని అభ్యర్థించింది.

బందిపోట్లను నిరోధించడం లేదు, శాంతి భద్రతల పరిరక్షణలోనూ (ప్రభుత్వం పోలీసు బలగం విఫలమైందని ఈ సమావేశం అభిప్రాయపడింది.

హైదరాబాద్ కార్పొరేషన్‌కు వెంటనే ఎన్నికలు జరిపించాలని కూడా ఈ సమావేశం డిమాండ్ చేసింది.

విద్యుత్ దొంగిలించిన వసతి ఉత్పాదకుడి కఠినశిక్ష, జరిమానా

హైదరాబాదు, సెప్టెంబరు 28: విద్యుత్తును దొంగిలించిన వసతి ఉత్పాదకుడొకడికి నగర ఏడో మేజిస్ట్రేటు శ్రీ జి. వేణుగోపాల్ రెండేండ్ల కఠినశిక్ష, రు. 5 వేలు జరిమానా విధించారు.

(ప్రభుత్వోద్యోగి తన విధులు నిర్వర్తించకుండా అటకాయించినందుకుకూడా ఆయనకు ఈ శిక్ష విధించబడింది.

జైల్ సింగ్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28: పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ జ్ఞానీ జైల్ సింగ్‌కు నలుగురు మాజీ మంత్రులు మాస్టర్ గురుబచనసింగ్, శ్రీ హన్స్‌రాజ్‌కర్మలకు సుప్రీంకోర్టు మంగళవారంనాడు లభించిన బెయిలు కాలంకంటే ముందుగా బాయిలు మంజూరు చేసింది.

రాష్ట్రాల్లో మద్యనిషేధం నష్టం వివరాలకై కేంద్రం లేఖ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28: మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టినప్పుడు తమకు ఎంత ఆదాయం నష్టం అవుతుందో రాష్ట్ర ప్రభుత్వాలు వాస్తవికమైన అంచనాలు వేసుకుని, ఈ విషయమై తమకు తెలియజేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వం లేఖ వ్రాసింది.

మద్యపానాన్ని నిషేధించడానికి నిర్దిష్టమైన పద్ధతులు రూపొందించుకోవాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. ఇదివరకే ఆంధ్రప్రదేశ్, హరియానా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు మద్యపాన నిషేధాన్ని అమలు పరచడానికి నిర్ణయించాయి. ఈ రాష్ట్రాలు ఆదాయం నష్టం ఎంత అవుతుందో అంచనా వేయవలసి వుంటుంది.

ఈ సమస్యపై ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి శ్రీ చరణ్ సింగ్ ఆధ్వర్యంలో ఏర్పడిన ఉపసంఘం పరిశీలిస్తోంది. ఈ సంఘం సిఫారసుల ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ఈ విషయమై ఒక నిర్ణయానికి వస్తుంది.

ఈ సమస్యపై ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి శ్రీ చరణ్ సింగ్ ఆధ్వర్యంలో ఏర్పడిన ఉపసంఘం పరిశీలిస్తోంది. ఈ సంఘం సిఫారసుల ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ఈ విషయమై ఒక నిర్ణయానికి వస్తుంది.

అక్టోబరు 2లోగా లొంగుబాటు బందిపోట్లకు ఉద్యోగులవిజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 28: బందిపోటు దొంగలు లొంగిపోవాలని, గాంధీజయంతియైన అక్టోబరు 2 లోగా (ప్రభుత్వానికి లొంగిపోవాలని వారు నిర్బంధంగా (ప్రజలకు క్షమాపణలు చెప్పుకోవాలని తెలంగాణా ఉద్యోగుల సంఘాలు, యూనియన్ల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఆర్. బి. మురారి ఒక (ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

(ప్రభుత్వం బందిపోటుదొంగలను పట్టుకోవటంలో విఫలమైనా దృష్ట్యా (ప్రస్తుతకాలంలో తీసుకోవలసిన చర్యల గురించి నాయకులు ఈ సమావేశంలో నిర్ణయం తీసుకొంటారని శ్రీ మురారి చెప్పారు.

బంగ్లాదేశ్ కలరావల్ల 522 మంది మృతి

ఢాకా, సెప్టెంబరు 28: బాంగ్లాదేశ్‌లో కలరా వ్యాధి సోకిన కారణంగా సోమవారం మరో 50 మంది మృతి చెందటంతో మృతి చెందిన వారిసంఖ్య 522కి పెరిగింది.

జపాన్ ఎయిర్ లైన్స్ విమాన ప్రమాదంలో 36 మంది మరణం

కౌలాలంపూర్, సెప్టెంబరు 28: జపాన్ ఎయిర్ లైన్స్‌కు చెందిన ఒక (ప్రయాణికుల విమానం బుధవారం ఉదయం మలేషియా రాజధాని కౌలాలంపూర్‌కు ఉత్తరదిశగా ఒక రబ్బరు తోటలో కూలిపోయింది. విమానంలోని 79 మంది (ప్రయాణికులు, సిబ్బందిలో కనీసం 36 మంది మరణించినట్లు తెలుస్తున్నది. వీరిలో 11 మంది విమాన సిబ్బంది.

విమానానికి ఈ (ప్రమాదం సంభవించినప్పుడు కౌలాలంపూర్ (ప్రాంతంలో ఉరుములు, మెరుపులతో పాటు వర్షం కురుస్తున్నది. కూలిపోయిన విమానం రెండు ముక్కలైంది.

కూలిపోయిన టీ-8 జెట్ విమానంలో 68 మంది ప్రయాణికులు, 11 మంది సిబ్బంది ఉన్నారని టోక్యోలో జపాన్ ఎయిర్ లైన్స్ అధికారులు చెప్పారు. వారిలో 29 మంది జపాన్ పౌరులు. మిగిలిన వారి వివరాలు వెంటనే తెలియరాలేదు. విమాన (ప్రమాదంలో బతికిబయటపడిన వారిలో కొందరిని హెలికాప్టర్‌లో కౌలాలంపూర్ విమాన (శయానికి తీసుకువచ్చారు. 25 అంబులెన్సులను, (ప్రమాద స్థలానికి పంపారు. 30 పోలీసు కార్లు, హెలికాప్టర్ వర్గాలు కూడా వెళ్ళాయి. గాయపడిన వారిని కొందరిని ఆస్పత్రులలో చేర్చారు.

(ప్రమాదానికి గురైన విమానం కౌలాలంపూర్‌కు వచ్చి సింగపూర్‌కు వెళ్ళవలసి ఉన్నది. అయితే కౌలాలంపూర్‌లో వాతావరణ పరిస్థితి దృష్ట్యా నేరుగా సింగపూర్ వెళ్ళవలసిందిగా కౌలాలంపూర్ విమానాశ్రయం అధికారులు సూచించారు.

ఈ సూచనను పైలట్ అంగీకరించాడు. కొద్ది నిముషాల తర్వాత విమాన (శయం అధికారులకు ఉత్తరదిశగా ఆకాశంలో ఒకచోట అగ్నిపోళం వలె కనిపించిందని మలేషియా ఎయిర్ లైన్స్ కాప్టెన్ ఒకరు అధికారులకు తెలిపారు.

తాజా కాయగూరలకు కాన్సర్‌ను నిరోధించే శక్తి ఉన్నదా ?

మనిలా, సెప్టెంబర్ 26: సిగరెట్లు తాగే వారికి పిరి తిత్తుల కాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువ అయినప్పటికీ నిత్యం తాజా కూరగాయలు తినడం వల్ల ఈ (ప్రమాదం కొంత తగ్గి వచ్చునని ఆసియా రోని కాన్సర్ పరిశోధన సంస్థకు చెందిన డాక్టర్ తాకేషి హిరాయామా ఇక్కడ చెప్పారు.

పొగ త్రాగేవారిలో పారిశ్రామిక కాలుష్యానికి గురైన (ప్రాంతంలో నివసించేవారికి పిరి తిత్తులలో కాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువ అని ఆయన చెప్పారు. అయితే ఈ (ప్రాంతాల్లో నివసించే పొగ త్రాగని వారిలో కాన్సర్ పిరి తిత్తులదాకా బహుశా ఎక్కువ కాక పోవచ్చునని ఆయన అన్నారు.

జనతా ప్రభుత్వం అనుసరిస్తున్నది జనసంఘ ఆర్థిక విధానమే: శ్రీ వాజ్‌పేయి ప్రకటన

న్యూయార్క్, సెప్టెంబరు 28: జనతా (ప్రభుత్వ ఆర్థిక విధానం స్థూలంగా జనసంఘం (ప్రతిపాదించిన ఆర్థిక విధానమేనని భారతవిదేశాంగమంత్రి శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయీ చెప్పారు. జనసంఘ్ నాయకులు శ్రీ కే. కే. దివ్‌దయాల్ ఉపాధ్యాయ 62వ జన్మదినం సందర్భంగా ఇక్కడ జరిగిన సభలో (ప్రసంగిస్తూ శ్రీ వాజ్‌పేయీ ఈ విషయం చెప్పారు.

శ్రీ దివ్‌దయాల్ (ప్రతిపాదించిన ఏకాత్మ మానవతా వాదాన్ని వివరిస్తూ, పెట్టుబడిదారి విధానం, కమ్యూనిజం రెండూ ఆర్థిక శక్తి, కేంద్రీకరణకు దారి తీస్తాయని—అందువలన రెండు సిద్ధాంతాలనూ శ్రీ దీనదయాల్ తిరస్కరించారని ఆయన చెప్పారు.

ఉపాధి అవకాశాలు సంపూర్ణంగా వ్యాప్తంగా లభుపరిశ్రమలు నెలకొల్పే విధానం గురించి (ప్రస్తావిస్తూ, జనతా—జనసంఘం ఆర్థిక విధానాల సారూప్యతను శ్రీ వాజ్‌పేయీ పేర్కొన్నారు.

(ప్రజాస్వామ్య విలువలకు పట్టుబడి భారత అమెరికా దేశాలు పరస్పర సన్నిహిత సంబంధాలు నెలకొల్పుకోవడానికి చర్యలు తీసుకోవాలని శ్రీ వాజ్‌పేయీ ఆసియా సొసైటీలో (ప్రసంగిస్తూ కోరారు.

భారత అమెరికా సాంస్కృతిక సంఘం దైపాక్షిక సంబంధం (అభివృద్ధికి ఇప్పటికే మరుగ్గా పని చేస్తున్నదని, ఆర్థికరంగంలోనే గాక అనేక అంశాలపై అభిప్రాయాలు ఏర్పడ సహకారానికి అవకాశాలు వున్నదని ఆయన అన్నారు.

(శ్రీ వాజ్‌పేయీ (ప్రసంగంలో పేర్కొన్న మరొక (ప్రధాన అంశం భారత దేశంలో అమెరికా స్కాలర్స్ పరిశోధన. కొందరు పరిశోధకులకు భారత (ప్రభుత్వ అనుమతి ఇప్పటికే భారతదానికి కారణం మారుతూ పరిస్థితులు మరించిన అనుమానాలు కానిపిస్తాయని ఆయన చెప్పారు.

అమెరికన్ పండితుల పరిశోధనల వల్ల భారతదేశం ఎంతో లాభపడిందని, అయితే జాతి జీవనానికి సంబంధించి కొన్ని అంశాలను దేశీయులు సరిగా అవహగాన చేసుకోగలరని భావిస్తున్నామని ఆయన అన్నారు. ఇంతకు మునుపటి అమెరికన్ పరిశోధకుల పట్ల ఎట్టి వైముఖత లేదని శ్రీ వాజ్‌పేయీ స్పష్టం చేశారు.

రాష్ట్రపతి ఆరోగ్యం: శ్రీ మురార్జీ పరామర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28: (ప్రధాన మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ దక్షిణాదిలో అందరి అభిమానాల వర్షమును మూగించుకొని విన్న అక్కడకు తిరిగి వ

ఆంధ్ర సచిత్ర వారపత్రిక తప్పక చదవండి

రాజస్థాన్ అణువిద్యుత్ కర్మాగారంపై మళ్లీ అంతర్జాతీయ పర్యవేక్షణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28 : రాజస్థాన్ అణు విద్యుదుత్పత్తి కర్మాగారంపై అంతర్జాతీయ అణుశక్తి సంస్థ పర్యవేక్షణ తిరిగి ఇప్పుడు ప్రారంభం కాబోతోంది. మూడు సంవత్సరాల క్రితం ఈ పర్యవేక్షణ ఆగిపోయింది. ఈ కర్మాగారం నిర్మాణంలో కెనడా సహకారాన్ని ఉపసంహరించడంతో అణు విద్యుత్ కర్మాగారం ఇలా జరిగింది.

1974 మేలో భారతదేశం భూగర్భంలో అణు ప్రయోగం జరిపినపుడు కెనడా తన సహకారాన్ని ఉపసంహరించింది, అంతర్జాతీయ అణుశక్తి సంస్థ, కెనడా, భారతదేశాల మధ్య త్రైపాక్షిక బృందం క్రింద ఈ పర్యవేక్షణ ఏర్పాటైంది. ఇప్పుడు లభించిన త్రైపాక్షిక బృందం—రష్యా, భారత దేశం, ఇ. ఏ. ఇ. ఏ. మధ్య కుదిరినందున, ఈ పర్యవేక్షణ ఇప్పుడు ప్రారంభం అవుతోంది. రష్యా ఈ బృందం క్రింద భారత జలాన్ని రాణాప్రతాప్ సాగర్ వద్ద నిర్మించే రెండవ కర్మాగారానికి సరఫరా చేస్తుంది. ఇప్పుడు కెనడా తనసహకారాన్ని పునరుద్ధరించదలచిన—అది ఏదో మర్యాదకోసమే కాగలదు.

అయితే భారతదేశం అమెరికాతో తారాపూర్ అణు విద్యుత్ కర్మాగారం విషయమై జరుపుతున్న చర్చల ఫలితం కోసం కెనడా ఎదురు చూస్తున్నట్లు తెలుస్తోంది.

భారత పారిశ్రామిక సంస్థచే 77లో రు. 100కోట్లు సహాయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28: భారత పారిశ్రామిక పెట్టుబడిసంస్థ 1977 జనవరిలో అంతమైన సంవత్సరంలో వివిధ పరిశ్రమలకు రు. 99. 77 కోట్ల సహాయాన్ని మంజూరు చేసింది. ఇది రికార్డు. 191 పరిశ్రమలకు ఈ సహాయం లభిస్తుంది. ఈ సహాయంలో 62శాతం వెనుబడిన ప్రాంతాలలోనే నెలకొల్పే పరిశ్రమలకు లభిస్తోంది.

1975—76లో ఈ సంస్థ మంజూరు చేసిన సహాయం రు. 54.60 కోట్లుకాగా, 1976—77 లో ఇది 83శాతం పెరిగింది. ఇందులో 20 ప్రభుత్వ రంగం పరిశ్రమలకు రు. 15.05 కోట్లుకు సమిష్టి రంగంలోని 29 పరిశ్రమలకు రు. 17.86 కోట్లు, సహకార రంగంలో 21 పరిశ్రమలకు రు. 17. 14కోట్లు మంజూరైంది. సహకార రంగంలో సహాయం పొందిన సంస్థలలో 16 చక్కెర, 4 జవుళి, ఒక సింథటిక్ నూలు కర్మాగారం ఉన్నాయి. పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ వార్షిక నివేదిక ఈ వివరాలు తెలియచేస్తోంది.

కేరళలో ప్రతిపక్షాల పికెటింగు: 153 మంది అరెస్టు

త్రివేంద్రం, సెప్టెంబరు 28 : సచివాలయం ఎదుట పికెట్ చేస్తున్న 153 మంది నాలంటిట్లను పోలీసులు లాఠీలనుంచి తొలగించారు. వారు మార్క్సిస్టు నక్సలైట్ గల ప్రతిపక్షాలకు చెందినవారు.

హోంమంత్రి శ్రీ కె. ఎం. మణి రాజీనామా కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిపక్షాలు ఉద్యమం ప్రారంభించాయి. స్వయం నిర్ణయ వ్యవస్థలో ఆయన జోక్యం చేసుకుంటున్నారని ఆరోపించారు. నూజీ ముఖ్యమంత్రి శ్రీ కరుణాకరన్‌ను అరెస్టు చేసి ప్రాసిక్యూట్ చెయ్యాలని కూడా కోరుతున్నాయి. ఎమర్జెన్సీ అత్యాచారాలపై దర్యాప్తు జరగాలని, అప్పటి మంత్రులందరూ రాజీనామా చేయాలని సూచిస్తున్నాయి.

ఇండియన్ ఎయిర్‌లైన్సులో 3 గంటల సమ్మె

బొంబాయి, సెప్టెంబరు 28 : ఇండియన్ ఎయిర్ లైన్సు ఉద్యోగులు 2000 మందికి పైగా సరిగ్గా 3 గంటలపాటు పనులకు హాజరు కాలేదు. దీనివల్ల విమానాలకి మించి రోజును చెల్లించాలన్న తమ కోర్కెకు మద్దతుగా నీరు రాష్ట్రాలయాలకు, వర్క్‌షాపులకు దూరంగా ఉన్నారు.

ఎయిర్ కార్పొరేషన్ ఉద్యోగుల సంఘం ఇండియన్ ఎయిర్ క్రాఫ్ట్ సాంకేతికుల సంఘం చేసిన పిలుపునసరించి వారు తమపనులు విడిచి బయటికి వెళ్లారు.

1976—77లో ఈ సంస్థ రు. 20 కోట్లు లాభం గడించింది 1975—76లో ఈ లాభం రు. 7.9 కోట్లు మాత్రమే. నిరుడు కూడా ఈఉద్యోగులకు బోనసు ఇవ్వలేదు అని ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ ఆర్. రామనాథ్ అన్నారు

తొలి సోదర సంస్థ అయిన ఎయిర్ ఇండియా 1976—77లో రు. 17 కోట్లు లాభం సంపాదించి, తమఉద్యోగులకు 20 శాతం బోనసు ప్రకటించిందని చెప్పారు. రెండు సంస్థల ఉద్యోగుల మధ్య బోనసు విషయంలో సామ్యత ఉండాలన్నారు.

బోనసుకోసం ఉద్యోగులు ఒక నుంచి నిబంధనల మేరకు పని చేయడం ఆరంభిస్తారు. అక్టోబరు 12న తమ అనుమతి సూచకంగా సమ్మె చేస్తారు అన్నారాయన.

మిల్క్ క్వీండి తయారుచేయువారు
ఆంధ్ర ప్రదేశ్ డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లి.
లాలాపేట, హైదరాబాదు-500 789

అప్పు లభించును

ప్లాట్లు, భూమి, భవనము, షాపు, సినిమా హాలు, పరిశ్రమ మరియు యంత్రసామగ్రి కొరకు వ్యక్తులకు, కంపెనీల లిమిటెడ్ లేక ప్రైవేటు వారికి సులభమైన షరతులపై రు. 20,000/- మరియు అంతకుపైన అప్పు లభించును.

హెచ్చు వివరములకు ఈ క్రింది చిరునామాకు వ్రాయండి లేక సంప్రదించండి :

Centaur Syndicate Corporation
1217, Prasan Chambers,
Near Roxy Cinema, BOMBAY—400 004.
Phone: 350878— 384399 Cables: "PAFISYTEL"

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

భారీ నీటివనరుల శాఖ

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడికాలువ నాగార్జునసాగర్ కెనాల్సు, సూపరింటెండింగ్ ఇంజినీరువారి కార్యాలయము, ఒంగోలు

టెండరు నోటీసు నెం. 8/77-78 తేది 25-9-77

డిపార్టుమెంటువారు పబ్లిషు చేసిన టెండరు నోట్సులకు భిన్నముగా వచ్చిన టెండర్లను పూర్తిగా నిరాకరించబడును.

ఈ దిగువ పేర్కొనబడిన అమ్‌సమ్ కాంట్రాక్టు పనులకుగాను సీలువేసిన టెండర్లు క్రింద నుదహరించిన పనికి ఎదురుగా సూచించిన విధముగా రిజిస్టర్డు సివిల్ కాంట్రాక్టర్లనుండి, పేరుగాంచిన సంస్థలనుండి మరియు నాగార్జున సాగర్ కెనాల్సు సూపరింటెండింగ్ ఇంజినీరు, ఒంగోలువారిచే అంగీకరింపబడిన కంట్రాక్టర్లనుండి వరరు సూపరింటెండింగ్ ఇంజినీరువారిచే ఒంగోలులో వారి కార్యాలయమునందు 3—11—77 తేది 15.00 గంటలవరకు తీసుకొనబడును ఆదేరోజున 15—30 గంటలకు టెండర్లు తెరువబడును.

క్ర. నెం.	పని పేరు	ధరావతు సొమ్ము	పే అండ్ అకవుంటు ఆఫీసరు	టెండరు షెడ్యూలు ఖరీదు	కాంటాక్టు కాలపరిమితి	టెండర్లు పెట్టుటకు కంట్రాక్టర్ల తరగతి
		రూ.		రూ.		
1.	నాగార్జునసాగరు కుడికాలువ కి.మీ. 196.31 నుండి 199.62(వై. 121.7.530 నుండి 124.0.190) వరకు రెండువైపుల మామూలు లైనింగ్ మరియు కాలువ మూలలో కాంక్రీటు లైనింగ్ కట్టుట.	51,000	పే అండ్ అకౌంట్సు ఆఫీసరు, ఒంగోలు	25.00	18నెలలు	1వ తరగతి

టెండరుఫారములకొరకు ధరభాన్తు నాగార్జునసాగర్ కెనాల్సువర్కిలు సూపరింటెండింగ్ ఇంజనీరు, ఒంగోలువారిపేర పెట్టుకొనవలెను, ధరభాన్తుతో టెండరుఫారములఖరీదు న్వాగడిలో చూపినవిధముగా బ్యాంకుడిమాండు డ్రాఫ్టును పేఅండ్ అకౌంట్సుఆఫీసరు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు,ఒంగోలువారిపేర తీసుకొని జతపరచవలెను, ఏతరగతిలో రిజిస్టర్డుచేయబడినదోతెల్పుతూ ధరభాన్తుతో రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌విధిగా జతపరచవలెను.

టెండరుఫారములకొరకు ధరభాన్తులు తేది 18—10—77 సాయంకాలము 5 గం.లు వరకు తీసికొనబడును,

టెండరుఫారములు కార్యాలయము పనిచేయుదినములలో తేది24—10—77 నుండి 28—10—77వరకు నాగార్జునసాగర్ కెనాల్సువర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరుకార్యాలయము ఒంగోలువద్ద లభ్యపడును.

నాగార్జునసాగర్ కెనాల్సువర్కిల్ సూపరింటెండింగ్ఇంజనీరు ఒంగోలువారికి ఏ టెండరునైనను లేదా అన్ని టెండర్లను ఏవిధమైన పంజాయిషీ ఇవ్వనవసరములేకుండా నిరాకరించుటకు అధికారముకలదు.

టెండరుఫారములఖరీదు ఎట్టివరిస్థితులలోను వాపసుయివ్వబడదు.

(సం)
సూపరింటెండింగ్ ఇంజనీరు,
నాగార్జునసాగర్ కెనాల్సు వర్కిల్, ఒంగోలు.

స్థలము : ఒంగోలు
తేది : 25—9—77.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

భారీ నీటి వనరుల శాఖ

నాగార్జున సాగర్ ప్రాజెక్టు కుడి కాలువ, నాగార్జున సాగర్

కెనాల్సు సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయము - ఒంగోలు

టెండరు నోటీసు నెం. 7/77-78 తేది 20-9-77

డిపార్టుమెంటు వారు పబ్లిషు చేసిన టెండరు నెడ్యూల్సుకు భిన్నముగా వచ్చిన టెండర్లనుపూర్తిగా నిరాకరిలచబడును.

ఈ దిగువ పేర్కొనబడిన అమ్‌సమ్ కాంట్రాక్టు పనులకుగాను సీలువేసిన టెండర్లు క్రిందనుదహరించిన పనులకు వాటికి ఎదురుగా సూచించిన విధముగా రిజిస్టర్డు సివిల్‌కాంట్రాక్టర్ల నుండి పేరుగాంచిన సంస్థల నుండి మరియునాగార్జునసాగర్ కెనాల్సు సూపరింటెండింగ్ ఇంజనీరు, ఒంగోలువారిచే అంగీకరింపబడిన కంట్రాక్టర్లనుండి వరరు సూపరింటెండింగ్ ఇంజనీరు వారిచే ఒంగోలులో వారి కార్యాలయము నందు తేది 15—11—77 15 గంటలు వరకు తీసుకొనబడును. ఆదేరోజున 15—30 గంటలకు టెండరు తెరువబడును.

అంశం నెంబరు	పనిపేరు	ప్రథమ ధరావత్తు సొమ్ము రు.	పే అండ్ అకవుంటు ఆఫీసరు	టెండరు ఫారముల ఖరీదు రు	కాంట్రాక్టు కాలపరిమితి	కాంట్రాక్టు తరగతి
[1]	[2]	[3]	[4]	[5]	[6]	[7]
1.	అద్దంకిబ్రాంచి కాలువ మిగిలిన పనికి మీ. 54.64, నుండి 55.73 [వై 33—7—382 నుండి 34—5—352] వరకు త్రవ్వుట.	5000	పేఅండ్ అకవుంటు ఆఫీసర్	50.00	6నెలలు లేక 15.6.78 లేక ఏదిముందైతేలేది	మూడవతరగతి మరియు అపైన
2.	అద్దంకిబ్రాంచి కాలువ మిగిలిన పని కి.మీ. 55.73 నుండి 56.13 [వై 34—5—052 నుండి 34—7—052] వరకు త్రవ్వుట.	3250	"	30.00	6 నెలలు లేక 15—6—78 లేక ఏది ముందైతే అది	క్రొత్తనాల్గవ తరగతి మరియు అపైన.
3.	అద్దంకిబ్రాంచి కాలువ మిగిలినపని కి.మీ. 56.13 నుండి 57.45 [వై 34—7—052 నుండి 35—5—382] వరకు త్రవ్వుట.	2000	"	55.00	"	"
4.	అద్దంకిబ్రాంచి కాలువ మిగిలిన పనికి.మీ 57.45 నుండి 58.45 [వై 35—5—382 నుండి 36—2—382] వరకు త్రవ్వుట.	4700	"	45.00	"	మూడవ తరగతి మరియు అపైన.

టెండరు ఫారముల కొరకు దరభాన్తుతో టెండరు ఫారముల ఖరీదు న్వాగడిలో చూపిన విధముగా బ్యాంకు డిమాండు డ్రాఫ్టును పే అండ్ అకవుంటుఆఫీసరు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, ఒంగోలు వారిపేర్ల తీసికొని జతపరచవలెను. ఏ తరగతిలో రిజిస్టర్డు చేయబడినదో తెల్పుతూ దరభాన్తుతో రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ విధిగా జతపరచవలెను.

టెండరు ఫారముల కొరకు దరభాన్తులు తేది 31—10—77 సాయంకాలము 5 గం.వరకు తీసికొనబడును.

టెండరు ఫారములు కార్యాలయము పనిచేయు దినములలో తేది 4—11—77 నుండి 9—11—77 వరకు నాగార్జున సాగర్ కెనాల్సు వర్కిలు సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయము ఒంగోలు వద్ద లభ్యపడును. నాగార్జునసాగర్ కెనాల్సు వర్కిలు సూపరింటెండింగ్ ఇంజనీరు ఒంగోలువారికి ఏ విధమైన పంజాయిషీ ఇవ్వనవసరము లేకుండా నిరాకరించుటకు అధికారము కలదు. టెండరు ఫారముల ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు యివ్వబడదు..

సూపరింటెండింగ్ ఇంజనీరు, ఒంగోలు వర్కిలు వారిచే టెండరు పెట్టదలచిన దరభాన్తుదారులతో టెండరు పెట్టుటకు ముందు "ప్రీ బిడ్డింగ్" మీటింగు వారి ఆఫీసులో తేది 31—10—77వ 3—00 గం.లకు జరుపబడును. ఈ మీటింగులో దరభాన్తుదారులకు వేడైన సందేహములున్నచో వాటిని నివృత్తి చేయబడును.

స్థలము : ఒంగోలు,
తేది : 20—9—77

(సం) సూపరింటెండింగ్ ఇంజనీరు,
నాగార్జునసాగర్ కెనాల్సు వర్కిలు, ఒంగోలు.

నా బదిలీ శిక్షా చర్యే: న్యాయమూర్తి సేన్

హైదరాబాద్, సెప్టెంబర్ 28: ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం గుజరాత్ హైకోర్టునుండి తమను ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టుకు బదిలీచేయటం తమకు విధించబడిన శిక్ష మాత్రమేనని న్యాయమూర్తి శ్రీ ఎస్. హెచ్. సేట్ అన్నారు న్యాయమూర్తుల ఉద్యోగ పరిస్థితులపై తాము ఒక పత్రాన్ని సిద్ధంచేసి తోటి న్యాయమూర్తులకు పంపటమే బదిలీకి కారణమన్నారు. తమను ఇప్పుడు గుజరాత్ హైకోర్టుకు తిరిగి బదిలీ చేశారనీ, ఈ బదిలీ చేయటంలో హుందాతనం లోపించటం శోచనీయమని ఆయన అన్నారు. ఇదిలౌకిక చర్య. మానవతా కారణాలతో తీసుకున్న చర్యకాదు, అని శ్రీ సేట్ తమ గౌరవార్థం ఆడ్వొకేట్ జనరల్ శ్రీ పి. రామచంద్రా రెడ్డి న్యాయవాదుల తరపున ఇచ్చిన వీడ్కోలు విందులో అన్నారు.

హైకోర్టు న్యాయమూర్తులను విధిగా బదిలీ చేసే పద్ధతి న్యాయస్థానాల స్వతంత్రాన్ని దెబ్బతీయ గలదన్నారు

హిందూ మహాసముద్రంలో అగ్రరాజ్యాలు నౌకాబలాలు పెంచరాదు: రష్యాకు అమెరికా చేయనున్న సూచన

వాషింగ్టన్, సెప్టెంబరు 28: హిందూ మహాసముద్రంలో అగ్రరాజ్యాలు రెండూ తమ నౌకాబలాలను ఇప్పుడున్న స్థాయిమించకుండా చూడాలని అమెరికా రష్యాకు సూచించనున్నది. హిందూమహాసముద్రాన్ని నిస్సైనిక మండలం చేయడానికి ఇది మొదటిమెట్టు కాగలదని భావిస్తోంది.

అమెరికా సందర్శించనున్న రష్యా ప్రతినిధి వర్గానికి అమెరికా ఆయుధాల అదుపు నిరాయుధీకరణ సంస్థల డైరెక్టరు శ్రీ పాల్ వార్నికే ఈ సూచన చేస్తారు.

వర్ధమాన దేశాల్లో ప్రమాదస్థాయికి చేరిన నిరుద్యోగ సమస్య

లక్నో, సెప్టెంబరు 28 : వర్ధమాన దేశాలలో నిరుద్యోగ సమస్య ఆందోళన కరమైన స్థాయికి చేరుకున్నదని, 1985సం. నాటికి ఇది పరిధి తీవ్రతరమవ గలదని కేంద్ర వ్యవసాయ శాఖమంత్రి శ్రీ సూర్జిత్ సింగ్ బర్నాల హెచ్చరించారు. 1976 సం.లు 28 కోట్ల 30 లక్షల మంది నిరుద్యోగానికి గాని, పాక్షిక నిరుద్యోగానికిగాని గురయ్యారని 1985 నాటికి వీరి సంఖ్య మరి 26కోట్ల 70 లక్షలకు పెరగగలదని ఆయన అన్నారు.

ఉపాధి కల్పనకు దోహదంచేసే సిద్ధాంతాలు గురించి ప్రాంతీయ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన సోమవారం ఇక్కడ ప్రారంభించారు. అంతర్జాతీయ కార్మికసంస్థ, ఐక్యరాజ్య సమితి అభివృద్ధిపథకం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి.

తృతీయ ప్రపంచ దేశాల్లో భూమిలేని కార్మికులు, సన్నకారు రైతులు పాక్షిక నిరుద్యోగానికి గురవుతున్నారని ఈ దేశాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ఇది ఒకటని శ్రీ బర్నాల అన్నారు.

పట్టణ ప్రాంతాల్లో కూడా అడపాదడపా దొరికే వసిపాటలపై వేలుపురు ఆధారపడుతున్నారని, కార్మిక శక్తికి మార్కెట్‌లో నిరంతరం డిమాండు లేక పోతే జనసంఖ్యాలలు బతుకు తెరువు కోల్పోతారని ఆయన హెచ్చరించారు.

బృహత్తరస్థాయిలో నిర్వహించే ప్రభుత్వ పథకాలు ఫలవంతం కావడానికి ఒక ప్రణాళిక ప్రకారం వాటిని నిర్వహించవలసి ఉంటుందని ఆయన అన్నారు.

భారతదేశంలో ఏడేళ్లలో నిరుద్యోగం నిర్మూలించాలనే లక్ష్యం సాధించడానికి జనతా ప్రభుత్వం గట్టి పట్టుదలతో ఉన్నదని ఇందుకుగాను, అభివృద్ధి ప్రణాళికల్లో వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని ఆయన తెలిపారు.

దక్షిణ లెబనాన్‌లో కాల్పుల విరమణ

ఖయామ్ (లెబనాన్) సెప్టెంబరు 28: దక్షిణ లెబనాన్ సరిహద్దు ప్రాంతంలో గత కొంతకాలంగా సాగుతున్న పోరాటం విరమణకు లెబనాన్, ఇజ్రాయెల్, పాలస్తీనా, గెరిల్లాలు అంగీకరించారు. సోమవారంనుంచి కాల్పుల విరమణ అమలులోనివచ్చింది.

ఇజ్రాయెల్ సరిహద్దులు దక్షిణ లెబనాన్‌లోని గెరిల్లా స్థావరాలపై గత వద కొండరోజులుగా ఇజ్రాయెల్ కాల్పులు జరుపుతున్నారు.

ప్రస్తుత ఒప్పందం ప్రకారం ఇజ్రాయెల్ తోపాటు, పాలస్తీనా గెరిల్లాలుకూడా తమ స్థానాలనుంచి ఉపసంహరించుకోవలసి ఉంటుంది. పాలస్తీనా గెరిల్లాలు ఇందుకు సన్నద్ధమవుతున్నట్లు కన్పించలేదు. తమకు ఆదేశాలు అందలేదని పాలస్తీనా గెరిల్లా కమాండర్ చెప్పారు,

లారీ బోల్తా: ఇద్దరి మృతి, 16 మందికి గాయాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 28 : కర్నూలు జిల్లాలోని బళ్ళారి—ఆలూరు రోడ్డుపై జరిగిన ఒక లారీ ప్రమాదంలో హాలహర్వికి చెందిన మాలగాడి లింగప్ప, బళ్ళారికి చెందినకొరిబి ఎర్రప్ప మరణించారు. లారీలో ప్రయాణం చేస్తున్న మరి 16 మంది గాయపడ్డారు. గాయపడిన వారిని ఆలూరు హాస్పిటల్‌కు చేర్చారు.

క్యారీ కూలీలను తీసుకొని వెళ్తున్న లారీ (ఎం. వై. వై. 4742) ఒక మలుపు తిరుగు తుండగా డ్రైవరుకు బండిపై అదుపు తప్పటంతో లారీ బోల్తాపడి ప్రమాదం సంభవించింది.

తూర్పు జర్మనీ భారత్ సహకారం

శ్రీ జార్జి ఫెర్నాండెజ్ అభిప్రాయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28 : భారత దేశంలో గ్రామీణ అభివృద్ధికి, ఇతరదేశాల్లో ప్రాజెక్టులు నెలకొల్పడంలో తూర్పుజర్మనీ, భారత ప్రభుత్వంతో సహకరించాలని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ కోరారు.

ఉభయ దేశాల మధ్య, ఆర్థిక,శాస్త్రీయ సాంకేతిక రంగాలలో సహకారం పెంపొందించేందుకు ఉద్దేశించిన సంయుక్త సంఘం సమావేశాన్ని ఆయన సోమవారం ఇక్కడ ప్రారంభించారు. ఉభయ దేశాల మధ్య వుడు 0.53 కోట్ల రూపాయలమేరకు వాణ్యం సాగుతున్నది.

సంయుక్త సంఘం అధ్యక్షులు, తూర్పు జర్మనీ మంత్రి శ్రీ హెర్బర్ట్ వైస్ వివరించినట్లు వ్యవసాయం, పశుసంవర్ధకం వంటి సహజ రంగాలకు కూడా తూర్పు జర్మనీ, భారతదేశ సహకారం విస్తరించాలని సూచించారు. భారతదేశంనుంచి సంప్రదాయేతర వస్తువులు దిగుమతి పెంచాలని తాము అభిలషిస్తున్నట్లు ఆయన తెలిపారు.

భారత దేశంలో అన్నిటికన్నా అధికంగా అమ్మబడుతోంది
ఏ యితర డిటర్జెంట్ ఉతికే బిళ్ల లేక బార్‌తో పోల్చి చూచినా

లక్షలాదికి మక్కువైనది, వారు నమ్మికతో చెప్పేది సూపర్ 777 డిటర్జెంట్ ఉతికే బార్

సూపర్ 777
హెచ్చు తెల్లదనం, తక్కువ ఖర్చులో

ఎక్కువ కాలం వస్తుంది, హెచ్చు తెల్లదనం నిస్తుంది సబ్బుతో పోల్చి చూస్తే ఇది డబ్బును పొదుపు చేస్తుంది.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29 Editor: S. Radha Krishna. Phones: 26992, 25867.